వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 15-05-2026

## రెండేళ్లుగా డ్రైనేజీ పూడికతీత లేదు..

- దుర్వాసన, దోమలతో ప్రజలకు నరకయాతన..
- వెంకటాపురంలో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తం..
- అధికారుల నిర్లక్ష్యం పై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం...

4





# కన్నాయిగూడెంలో ప్రజా దర్బార్

- ప్రజల నుంచి విశేష స్పందన
- ప్రజల నుంచి నేరుగా దరఖాస్తుల స్వీకరణ
- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ
- లక్ష్మీపురం, ముప్పనపల్లి కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు
- ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తాం : మంత్రి సీతక్క

2

రాజేంద్రనగర్, మే 13 డిడి 9 వార్త

కన్నాయిగూడెం మండలంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం..



3

## భద్రాచలంలో 'కౌసల గ్రాండ్' హోటల్ అట్టహాసంగా ప్రారంభం

- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఎఫ్ డీసీ చైర్మన్ పొదెం వీరయ్య

2





అక్రమ పశువుల రవాణాపై పోలీసుల

## ఉక్కుపాదం..!

సోమలగడ్డ చెక్‌పోస్ట్ వద్ద 24 గంటల నిఘా

3



## రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకర్ అక్షర సాయిని అభినందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ మే 14(డిడి 9వార్త ) బ్యూరో**

తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన జీవిలికపల్లి అక్షరసాయిని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభినందించారు. జనగామ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో అక్షరసాయి, ఆమె తల్లిదండ్రులు రాంచందర్, కవితలను పుష్పగుచ్ఛంతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిన అక్షరసాయి తెలుగు, హిందీ, గణితం సబ్జెక్టుల్లో వందకు వంద మార్కులు సాధించడం విశేషమని ఎమ్మెల్యే కొనియాడారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని అక్షరసాయి నిరూపించిందన్నారు. ఆమె విజయం జనగామ ప్రాంత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## వివాహ ఉయ్యాల వేడుకలో పాల్గొని నూతన వధువరులను చిన్నారిని ఆశీర్వధించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం గారు

**అశ్వరావుపేట:మే 14 ( డిడి 9 వార్త)**

అశ్వరావు పేట (నియోజకవర్గం)ములకలపల్లి (మండలం) రాజీవ్ నగర్ కాలనీ (గ్రామం)లో కొండ్రు పాపారావు జయమ్మ దంపతుల కుమారుడు వినయ్ కుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపి దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో వాడే సీతారాములు నాగలక్ష్మి దంపతులకు కుమారుని ఉయ్యాల వేదికల్లో పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించి నా

బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం గారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు ,కుంజా సూర్యనారాయణ,సోయం నరేష్,సోయం రాంబాబు ,బుద్దుల రాంబాబు,సీలం దుర్గ,తాటి రామచంద్రం,కొండ్రు హరిబాబు,వీరాజు,నాగేంద్ర నూప రాజు,వాడే విజయకుమారి నరసింహారావు,(వార్డు సభ్యరాలు)సోయం శేషు

తదితరులు పార్టీనాయకులు పాల్గొన్నారు.







# కన్నాయిగూడెం మండలంలో ప్రజా దర్బార్

- **ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తాం.**
- **ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన.**
- **ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరైన గ్రామాల ప్రజలు .**

**కన్నాయిగూడెం మే14 (డిడి9 వార్త)**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి దనసరి అనసూయ సీతక్క.

కన్నాయిగూడెం మండలంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్య దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని, గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికి స్థానిక గ్రామాలకే జిల్లా యంత్రాంగం కదిలి వస్తుందని, ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, కన్నాయి గూడెం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామాల ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో తుపాకులగూడెం, లక్ష్మీపురం, రాజన్నపేట గ్రామాల ప్రజల నుంచి, ముప్పనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముప్పనపల్లి, గూరేవుల,బుట్టాయిగూడెం, ఐలాపురం, చింతగూడెం, సర్వాయి, కంతనపల్లి, ఏటూరు గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.అనంతరం కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షల అంచనా విలువతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, సి ఆర్ ఆర్ ప్లెయిన్ నిధులతో 60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్స్ లను, ముప్పనపల్లి గ్రామంలో బోరే గూడెం నుండి ఎస్టి కాలనీ వరకు ఎస్ టి ఎస్ డి ఎఫ్ 145.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు, సి ఆర్ ఆర్ ప్లెయిన్ నిధులతో 115.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రెయిన్స్



లను మంత్రి అనసూయ సీతక్క,ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి ప్రారంభించి, నూతన అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను వారి చెంతనే పరిష్కరించాలనే లక్ష్యంతో కన్నాయిగూడెం మండలంలో రెండు ప్రధాన కేంద్రాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ముప్పనపల్లి,దేవాదుల లక్ష్మీపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక

ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా 10 గ్రామాల సర్పంచ్ లు ఆయా గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులు స్థానిక సమస్యలను వివరించడం జరిగిందని, గ్రామస్తుల నుంచి నేరుగా వారి సమస్యలను తెలుసుకుంటూ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం జిల్లా కేంద్రానికి దూరంగా, వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కన్నాయిగూడెం మండల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బంది లేకుండా అధికారులే నేరుగా గ్రామాలకు తరలివచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

స్థానిక సర్పంచులు, ప్రజల నుంచి నేరుగా గ్రీవెన్స్ స్వీకరించి, సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించడం జరుగుతుందని, ఇతర సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు ఉన్న సమస్యలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోడెద్దుల వలె కలిసి పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ పి మనన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి.,సంపత్ రావు, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, యంపిడిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో 'కొసల గ్రాండ్' హోటల్

# అట్టహాసంగా ప్రారంభం

- **రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
- **పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఎఫ్డీసీ చైర్మన్ పొదెం వీరయ్య**



**భద్రాచలం, మే 14 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలో పర్యాటకులు, స్థానికులకు అత్యాధునిక వసతులు కల్పించే లక్ష్యంతో నిర్మించిన 'కొసల గ్రాండ్' హోటల్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని బ్రిడ్జి సెంటర్, లారీ ఆఫీస్ పక్కన సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఈ హోటల్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి హోటల్‌లోని వసతులను పరిశీలించి, నిర్వాహకులను అభినందించారు. ఈ వేడుకలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు చల్లగుళ్ల నాగేశ్వరరావు అతిథులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. భద్రాచలం వంటి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు నాణ్యమైన వసతులు అందుబాటులోకి రావడం సంతోషకరమని అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తెల్లం హరికృష్ణ

**మే 14 డిడి9 వార్త**
**దుమ్ముగూడెం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న భద్రాచలం నియోజకవర్గం లో భద్రాచలం దుమ్ముగూడెం చర్ల మండలాల్లో కొత్త అధ్యక్షులు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తెల్లం హరికృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు



## బడిబాట అమలు ప్రణాళిక

**వాజేడు, మే 14 (డిడి9 వార్త):**
తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాజేడు లో పేరెంట్ టీచర్ మీటింగ్ (PTM) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, AI ఆధారిత బోధన వంటి అంశాలను తల్లిదండ్రులకు వివరించారు.అలాగే గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈసారి మండలంలో పది శాతం విద్యార్థుల నమోదు పెరిగేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ విద్యా సంవత్సరానికి మండలానికి ఆరు ప్రీప్రైమరీ పాఠశాలలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో మహిళ అదృశ్యం

- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



**రాజేంద్రనగర్,మే 14 డిడి 9 వార్త**
శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ అదృశ్యమైన ఘటన జరిగింది.పిల్లోనిగూడ గ్రామానికి చెందిన పానుగంటి లక్ష్మమ్మ (50) ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల వివరాల ప్రకారం.. పానుగంటి సిద్దయ్య తన భార్య లక్ష్మమ్మ కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేశారు. ఇటీవల కుటుంబ సభ్యుల మరణం నేపథ్యంలో షాద్‌నగర్ సమీపంలోని రామేశ్వరం ఆలయానికి వెళ్లిన సమయంలో భార్యాభర్తల మధ్య కుటుంబ విషయాలపై వివాదం జరిగినట్లు తెలిసింది.అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మంగళవారం మధ్యాహ్నం సమయంలో లక్ష్మమ్మ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆమె తన మొబైల్ ఫోన్‌ను ఇంట్లోనే వదిలి వెళ్లిందని పేర్కొన్నారు. బంధువులు,పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం...
## కాంగ్రెస్ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- **గోవిందరావుపేట అంటే కాంగ్రెస్ కంచుకోట... జెడ్పీ పీఠం మంత్రి సీతక్కకు కానుక కావాలి**
- **కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు :వంగ రవి యాదవ్**



**గోవిందరావుపేట, మే 14 ( డిడి 9 వార్త):**
రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఐకమత్యంతో పని చేయాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆయన స్పష్టం చేశారు. గోవిందరావుపేట మండలం కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా పేరొందిందని, జిల్లా అధ్యక్షుల సొంత మండలం కావడంతో ఇక్కడ ప్రతి అభ్యర్థి విజయానికి కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని కోరారు.

మంత్రి సీతక్క నాయకత్వంలో ములుగు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. రెండేళ్లలోనే గోవిందరావుపేట మండలానికి రూ.25 కోట్లతో అంతర్గత రహదారులు మంజూరు చేయడం, లక్నవరం సరస్సుకు గోదావరి జలాలు తరలించడం ద్వారా రైతులకు సాగునీటి భరోసా కల్పించడం, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వందలాది పేదలకు సొంతింటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమని అన్నారు.

మహిళా సాధికారత కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ మంత్రి సీతక్క ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు, పదవులు తప్పక లభిస్తాయని, ప్రతి కార్యకర్తను మంత్రి సీతక్క కంటికి రెప్పలా కాపాడుతారని తెలిపారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంతో ములుగు జిల్లా జెడ్పీ పీఠాన్ని గెలుచుకుని మంత్రి సీతక్కకు కానుకగా అందించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, స్థానిక సర్పంచ్ లావుడియా జోగా, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు కుక్కల నాగరాజు, షర్పొద్దీన్, భూక్యా రాజు, సప్పిడి సతీష్, గుంటోజు నిరంజన్ చారి, లావుడియా రమేష్, గుండెబోయిన రమేష్, ఓడ రాజు, బోయిని రాజు, గందే రాజు, కోగిల రాంబాబు, హాజీ పాషా, గొంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురువారం నాడు పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న
## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు..

**మణుగూరు.మే 14 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు గురువారం నాడు పలు శుభకార్యక్రమాల్లో పాల్గొని అక్షింతలు వేసి తమ ఆశీస్సులను అందజేశారు.ములకలపల్లి మండలం లోని రాజీవ్ గాంధీ నగర్ నందు వినయ్ వరలక్ష్మి ల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలను తెలియచేశారు. అలాగే మణుగూరు పట్టణ బిఆర్ఎస్ నాయకులు తురక రామకోటి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అనంతరం మణుగూరు మండలం విజయనగరం గ్రామానికి చెందిన అనిల్ కుమార్ ప్రమీల దంపతుల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలను తెలియచేశారు.

అనంతరం మండలం లోని తోగ్గుడెం సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ నందు గురువారం నాడు జరిగిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాంపల్లి కార్తీక్ కుమార్తె ఓనీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమాలలో BRS పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ పశువుల రవాణాపై పోలీసుల ఉక్కుపాదం..!

- **సోమలగడ్డ చెక్‌పోస్ట్ వద్ద 24 గంటల నిఘా**
- **డీఎస్పీ రవీందర్**



**గోవిందరావుపేట, మే 14 (డి డి 9 వార్త)**
జంతు సంరక్షణే లక్ష్యంగా అక్రమ పశువుల రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ములుగు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డీఎస్పీ రవీందర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో ప్రత్యేక చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు.

పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో, ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో సోమలగడ్డ క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను గురువారం డీఎస్పీ రవీందర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీ తీరును సమీక్షిస్తూ, ఈ నెల 27వ తేదీ వరకు 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, అక్రమంగా పశువులను కబేళాలకు తరలించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్టపరంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

అక్రమ కార్యకలాపాల నిర్మూలనలో ప్రజల సహకారం కూడా కీలకమని పేర్కొన్న పోలీసులు, ఎక్కడైనా అనుమానాస్పద రవాణా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రత, జంతు సంరక్షణే లక్ష్యంగా ప్రత్యేక నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# బండి భగీరథను తక్షణమే అరెస్టు చేయాలి

- **బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి తప్పించాలి**
- **పార్టీ పరువు కాపాడుకోవాలి**
- **విచారణ పేరుతో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపణ**
- **మీడియా సమావేశంలో సీపీఐ నేత పానుగంటి పర్వతాలు**

**రాజేంద్రనగర్,మే 14 డిడి 9 వార్త**



17 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు.

గురువారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసులో విచారణ పేరుతో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపించారు. నిందితుడిపై ఫోక్సో కేసు ఉన్నప్పటికీ ఇప్పటికీ అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.

నిందితుడి తండ్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కావడంతో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసును ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.ప్రజా వేదికల్లో విమర్శలు చేసిన వారిని బెదిరించే విధంగా మాట్లాడటం హేయమైన చర్య అని విమర్శించారు. నిందితుడిని కాపాడేందుకు రాజకీయంగా, అధికారికంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ,ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు.ఇలాంటి కేసుల్లో రాజకీయ ప్రమేయం లేకుండా చట్టం తన పని తాను చేయాలని డిమాండ్ చేశారు.బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి తప్పించి పార్టీ పరువు కాపాడుకోవాలని సూచించారు.

ఈ మీడియా సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్ర గిరి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీ నుండి పడి బాలుడు మృతి..

**మే14 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఈరోజు మధ్యాహ్నం సుమారు 1:20 గంటల సమయంలో గ్రామానికి చెందిన బట్ట విద్యాసాగర్ (15), ట్రాక్టర్ ట్రాలీలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రాలీ నుండి కింద పడిపోయాడు.

ఈ ప్రమాదంలో అతనికి ఛాతి భాగంలో తీవ్ర గాయాలు కావడంతో వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలోనే విద్యాసాగర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ప్రాథమిక సమాచారం ప్రకారం ట్రాక్టర్ డ్రైవర్ తోకల మహేష్ ట్రాక్టర్‌ను అతివేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుడి తల్లి బట్ట సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వెంకటాపురం ఎస్సై తెలిపారు.

ఈ ఘటనతో బెస్తగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రెండేళ్లుగా డ్రైనేజీ పూడికతీత లేదు..

- **దుర్వాసన, దోమలతో ప్రజలకు నరకయాతన..**
- **వెంకటాపురంలో పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తం..**
- **అధికారుల నిర్లక్ష్యం పై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం...**

**మే 14 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ కూడిక తొలగించకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. దుర్వాసన వస్తున్నడంతో పాటు పట్టపగలే దోమల సమస్య పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోMSP మండల అధ్యక్షులు కొడారి సత్యం మాదిగ, వాయిలాల ప్రసాద్ మాదిగ, చెన్నం తిరుపతి మాదిగ, గుగ్గిళ్ళ కళ్యాణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**ఈ సమస్యపై గ్రామపంచాయతీ సెక్రటరీ డిడి9 వార్త వివరణ కోరగా..**

తాను విధుల్లో చేరి 30 రోజులు మాత్రమే అయిందని, వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీకి సిబ్బంది కొరత వలన కొంత పారిశుద్ధ్య పనులకు ఆటంకం ఏర్పడుతుందని, ప్రవేట్ సిబ్బందిని



నియమించుకొని పనులు చేసేలా ప్రయత్నం చేస్తున్నామని, ఈ విషయంపై ఉన్నతాధికారులను సంప్రదిస్తామని ఆయన తెలిపారు.



# అధైర్య పడొద్దు అండగా ఉంటాము

- **మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం..**
- **ములుగు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి బట్ట నాగేందర్..**

**మే14 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వీరభద్రావరం గ్రామంలో ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న మాటూరి నాగేశ్వరరావును పరామర్శించి శస్త్ర చికిత్స నిమిత్తం ఐదువేల రూపాయలు అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బట్ట నాగేందర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరూ ఆర్థికపరంగా అండగా నిలవాలని వారు కోరారు. పేదరికంతో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు తాము అండగా ఉంటామని, అధైర్యపడద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోలం ఓంపతి, గ్రామస్తులు మరియు యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ దళపతిగా ప్రమాణ స్వీకారం చేసిన కన్నెబోయిన గోపి

- **కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ బాధ్యత విలువలతో కూడుకున్నది**
- **డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ**
- **అభినందన సభకు హాజరైన కాంగ్రెస్ శ్రేణులు**

**చింతకాని,మే14,(డీడీ9 వార్త):**

కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ బాధ్యత విలువలతో కూడుకున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొదుమూరు జ్యోతి ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేయడం అదృష్టంగా భావించాలని నూతనంగా ఎన్నికైన కన్నెబోయిన గోపి యాదవ్ కు సూచించారు. మండలంలో పార్టీ బలోపేతానికి నాయకులందరినీ సమన్వయం చేసి కార్యకర్తలు కు అండగా ఉండాలని అప్పుడే పార్టీ గ్రామస్థాయిలో బలోపేతమవుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో నాయకులందరూ సమర్థవంతంగా పనిచేయాలని అప్పుడే పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అన్నదాతలకు అండగా ఉండాలని మండల నాయకులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని అందుకు ప్రభుత్వం అమలు చేసిన రైతు రుణమాఫీ నిదర్శనమని కొనియాడారు. రైతులు పండించిన పంటలను సకాలంలో కొనడంతో పాటు 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులు చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తల బాధ్యతని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కావలసిన నిధులు ఇస్తున్న నేపథ్యంలో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేయాలని అందుకు నూతనంగా ఎన్నికైన గోపి యాదవ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆకాంక్షించారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన గోపి యాదవ్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయంతో మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఆదేశానుసారం నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు మండల నాయకత్వం, కార్యకర్తలు తోడుగా ఉండాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సమర్థవంతంగా పనిచేసే పార్టీ అభివృద్ధి కృషి చేసిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావును సత్కరించటం తో పాటు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన కన్నెబోయిన గోపి యాదవ్ ఘనంగా సత్కరించారు. అంతకుముందు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ నియామక పత్రాన్ని కన్నెబోయిన గోపి యాదవ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కొండబాల కోటేశ్వరరావు, మత్తేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్పుల,మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు,గ్రామాల ఇన్చార్జిలు, వార్డు సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వికలాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి VHPS

- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ డిమాండ్ చేశారు.**

**జనగామ మే 14 (డిడి 9 వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా కేంద్రంలోని విహెచ్పీఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రత్యేక కోటా ఇవ్వాలని కోరారు.

అర్హులైన వికలాంగులకు వాహనాలు, పరికరాల పంపిణీ పెంచడంతో పాటు ప్రభుత్వ పథకాలలో రాయితీలు, లోన్లు కల్పించాలని తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిర్రు నగేష్, గడ్డం సోమరాజు, ఉడత అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా..

- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు.
- పాల్వంచలో మెగా జాబ్ మేళా 120 ఉద్యోగ ఖాళీల భర్తీకి కసరత్తు.



**మణుగూరు.మే 14 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన (శనివారం) పాల్వంచలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాల్వంచ పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో శనివారం ఉదయం 10 గంటల నుండి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రముఖ కంపెనీల్లో కొలువులు.
ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయి.
అపోలో ఫార్మసీ: హైదరాబాద్‌లోని సంస్థలో 100 ఫార్మసిస్ట్, అసిస్టెంట్ అప్రెంటిస్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అర్హతను బట్టి నెలకు రూ. 12,500 నుండి రూ. 25,000 వరకు జీతం ఉంటుంది.
శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ కోసం 20 బిజినెస్ డెవలప్‌మెంట్ యూనిట్ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీరికి రూ. 17,500 నుండి రూ. 30,000 వరకు వేతనంతో పాటు ఇతర అలవెన్సులు ఉంటాయి.అర్హతలు 19 నుండి 34 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ, బి.టెక్, ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలి. జిల్లాలోని అన్ని మండలాల అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు. మరిన్ని వివరాలకు 7207917714 (అపోలో) లేదా 9866774459 (శ్రీరామ్ ఇన్సూరెన్స్) నంబర్లను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు.

# బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డికి ఘన నివాళి

**గోవిందరావుపేట, మే 14 (డి డి 9 వార్త)**
భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి మే 13న హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన పార్థివ దేహాన్ని గురువారం దుంపెల్లిగూడెంలోని స్వగృహానికి తీసుకురాగా బీజేపీ మండల అధ్యక్షుడు మార్క సతీష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. రాష్ట్ర నాయకులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, తక్కెళ్లపల్లి దేవేందర్ రావు, మద్దినేని తేజరాజు, మెరుగు సత్యనారాయణ, కర్ర సాంబశివ రెడ్డి, అంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వలపదాసు రవిశంకర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి నీటి గుంటలో పడి యువకుడు మృతి

**బోనకల్,మే14,(డీడీ9 వార్త):**
మండల పరిధిలోని కలకోట గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడిపోవడంతో ఓ యువకుడు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు మృతుడు ఆళ్లపాడు గ్రామానికి చెందిన ముంగి వెంకట్రావు తండ్రి పుల్లయ్య తన స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు కలకోట సరిహద్దు ప్రాంతంలో ఇటీవల రోడ్ల నిర్మాణాలకు తవ్వకాల జరిపిన లోతు కలిగి ఉన్న నీటి గుంటల వద్దకు వెళ్లాడు,ఈత కొట్టేందుకు ఒక్కసారిగా దూకడంతో అక్కడికక్కడే అందులోకురుకుపోవడంతో మిగతావారు గమనించి గ్రామస్థులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న వారు అతడిని బయటకు తీసి, హుటాహుటిన మధిర ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. చేతికొచ్చిన కుమారుడు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి..





# అంగరంగ వైభవంగా నల్లపోచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

- భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు,హోమాలు బోనాల ఊరేగింపులు

**రాజేంద్రనగర్ మే 13 డి డి 9 వార్త**
అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్,ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.తెల్లవారుజామున సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ,గణపతి పూజ, పుణ్యహవాచనం, రక్షాబంధనం,దీపారాధన, మండపారాధన,వరుణ కలశావాహనం,హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి,కలశ ఉద్వాసన, శిఖరాభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం పలు బస్తీలకు చెందిన మహిళలు మట్టికుండల్లో బోనాలను సిద్ధం చేసి అమ్మవారికి ఘనంగా సమర్పించారు. బ్యాండ్ వాయిద్యాలు, సాంప్రదాయ నృత్యాలు, యువతీయువకుల చిన్నారుల కేరింతల మధ్య బోనాల ఊరేగింపు ఆకట్టుకుంది. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి.

# మాదక ద్రవ్యాలపై కళా జాతర నిర్వహించాలి

- మాదకద్రవ్యాల వినియోగంపై కామన్ ప్లాట్ ఫామ్ ఆందోళన
- రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందజేసి కోరిన క్రాంతి వర్మ
- యువతను గంజాయి బారినుంచి కాపాడేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని విజ్ఞప్తి

**రాజేంద్రనగర్,మే 14 డి డి 9 వార్త**
నగర బస్తీల్లో గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం రోజురోజుకు పెరుగుతుండటంపై కామన్ ప్లాట్‌ఫామ్ (ఎన్జీవో) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పరిధిలో జరిగిన హత్య ఘటనలో గంజాయి సరఫరా వివాదాలు బయటపడటం పరిస్థితి తీవ్రతకు నిదర్శనమని సంస్థ ప్రతినిధి క్రాంతి వర్మ పేర్కొన్నారు.
బస్తీల్లోని పిల్లలు,యువత చెడు పరిసరాలు,ఆన్‌లైన్ ప్రభావం ,పాఠశాలలకు దూరమవడం వంటి కారణాలతో మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. బెల్ట్ షాపులు,కల్లు దుకాణాలు,అసాంఘిక కార్యకలాపాలు యువతను మరింత తప్పుదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "కళా జాతర" పేరుతో ప్రతి బస్తీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ఆటపాటలు, నాటకాలు,స్కిట్ల ద్వారా



మాదకద్రవ్యాల వల్ల కుటుంబాలు ఎదుర్కొంటున్న నష్టాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.పోలీస్,ఎక్సైజ్, విద్య,వైద్య ఆరోగ్య,మహిళా శిశు సంక్షేమ శాఖలు కలిసి తల్లిదండ్రులు,పిల్లలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు.చదువు మానేసిన పిల్లలను గుర్తించి పునరావాసం కల్పించడంతో పాటు కార్పొరేట్ సంస్థల సిఎస్ఆర్ నిధులతో విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందించాలని అభిప్రాయపడ్డారు.
అదేవిధంగా బస్తీల్లో నిరంతర పోలీస్ గస్తీ,డిజిటల్ అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని,దేవాలయాలు, మసీదులు,చర్చిల్లో ప్రత్యేక సమావేశాల ద్వారా ఎన్.డి.పి.ఎస్ యాక్ట్1985 పై ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు క్రాంతి వర్మ తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.



# మన బడి - మన భవిష్యత్"తో అత్తాపూర్‌లో విద్యా జాతర

- ప్రైవేట్‌కు సాటి ప్రభుత్వ విద్య
- తల్లిదండ్రుల్లో నమ్మకం నింపిన ఉపాధ్యాయులు
- మెగా పేరెంట్ మీట్‌తో బడిబాటకు ఊపు
- ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల నమోదు ప్రచారం
- ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత

**రాజేంద్రనగర్, మే 14 డి డి 9 వార్త**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా బుధవారం రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ జిల్లా పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మెగా పేరెంట్-టీచర్ సమావేశం నిర్వహించి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు,నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో ఉన్నారని, విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలతో పాటు పరిసరాల్లోని



ఇతర విద్యార్థులను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు.కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ బడిబాటపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, ఉపాధ్యాయులు రజియా బేగం,సాయి ప్రసాద్ రావు, రంగారెడ్డి,సుజాత, రోజారాణి,జ్యోతి,హేమలత, పద్మావతి,సురేష్,కమలమ్మ, అనిత,కృష్ణవేణి,కవిత, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ వాణి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ వారధి, సారథి సలగల రమేష్ కు ఏ జి యం గా పదోన్నతి

- శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.



**మణుగూరు.మే 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి.కార్మిక సంక్షేమం, సంస్థ ప్రగతినే ధ్యేయంగా విధుల పట్ల అత్యంత అంకితభావం ప్రదర్శించే ఏరియా అధికార ప్రతినిధి సలగల.రమేష్ డి జి యం పదవి నుంచి ఏ జి యం గా పదోన్నతి పొందడం పట్ల ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నాడు ఆయనను శాలువాతో సత్కరించి స్థానిక జి యం కార్యాలయం లో శుభాకాంక్షలు తెలియజేశారు.

సంక్షేమ రంగంలో అపారమైన అనుభవం,సంస్థ పై గౌరవం, వృత్తినే దైవంగా భావించే అత్యుత్తమ క్రమశిక్షణ గల నీతి, నిజాయితీ పట్టుదల కలిగిన అత్యుత్తమ అధికారిగా గుర్తింపు పొందిన సలగల రమేష్ కు ఏ జి యం గా పదోన్నతి లభించడం ఆయన పనితీరుకు నిదర్శనం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. 1996 లో ఎక్స్టర్నల్ ద్వారా మేనేజ్ మెంట్ ట్రైనిగా బెల్లంపల్లి ఏరియాలో బాధ్యతలు స్వీకరించిన ఆయన రామగుండం ఏరియాలో వెల్ఫేర్ ఆఫీసర్ గా సంస్థకు, కార్మిక వర్గానికి సేవలు అందించారని 2009 వ సంవత్సరంలో DYPM గా పదోన్నతి పై మణుగూరు ఏరియాకు వచ్చిన ఆయన కార్మిక సంక్షేమ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని కార్మికులకు, సంస్థకు ఆ సమయంలో మెరుగైన ప్రయోజనాలు కల్పించడం లో ఆయన పాత్ర మరువలేనిదని, నేడు కొండాపురం భూగర్భ గని నందు కార్మికులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించే సొసైటీ ఆయన హయంలోనే ఆనాడు రూపకల్పన చేయడం జరిగిందని గుర్తుచేశారు. 2016 వ సంవత్సరం లో పర్సనల్ మేనేజర్ గా పదోన్నతి పొంది కార్పొరేట్ లో అత్యుత్తమ సేవలు అందించారని ఆ తర్వాత 2019 వ సంవత్సరం లో రామగుండం 01 ఏరియాకు బదిలీ పై వెళ్ళి అక్కడ సేవలు అందించి డి జి యం పర్సనల్ పదోన్నతి పై 2021 వ సంవత్సరం లో మణుగూరు ఏరియాకు రావడం జరిగిందని, ఆనాటి నుంచి నేటి వరకు అత్యుత్తమ పని తీరు కనబరుస్తూ నిరంతరం ఏరియా ప్రగతి ,కార్మిక సంక్షేమం పై ఆలోచనలు చేస్తూ ఏరియాలో అద్భుతమైన కార్మిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అంకిత భావ సేవలు కార్మిక వర్గం ఎన్నటికి మరువరని అలాంటి అత్యుత్తమ అధికారి, అపార అనుభవం కలిగిన పట్టుదల కలిగిన అధికారి మణుగూరు ఏరియా లో కార్మిక సంక్షేమ సేవలు అందించడం స్ఫూర్తి దాయకం అని ఆయన సేవలకు గుర్తుగా నేడు ఏ. జి యం గా పదోన్నతి లభించడం ఆయన పనితీరుకు గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన సేవలు వారంత కొనియాడారు. ఆయనకు ఉన్న అపార అనుభవం ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ కింద వందలాది షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన బ్యాక్ లాగ్ కేటగిరి పోస్ట్ లను అర్హులతో భర్తీ చేయించి వారందరి ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడం జరిగిందని తెలిపారు. ఏరియాలో పారదర్శకంగా కేటగిరి పోస్ట్ లు ,ప్రతి ఏటా భర్తీచేస్తున్నారని క్వార్టర్ కౌన్సిలింగ్ లో కూడా అనేక కొత్త మార్పులు చేపట్టడం జరిగిందని, ఏ సంక్షేమ పాత్ర తీసుకున్న ఆయన పనితీరు కనబడుతుందని తెలిపారు. ఏరియా నిర్దేశించిన ఉత్పత్తి ,ఉత్పాదకత లక్ష్యాల సాధనలో ఇండస్ట్రియల్ రిలేషన్స్ సంబంధాలను కార్మిక సంఘాల నాయకులతో కొనసాగిస్తూ ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.ప్రగతికి ఎంతగానో దోహదపడుతున్నారని పాత కార్మికులు, కొత్తగా వచ్చిన యువ కార్మికులు, ఏరియా అధికారులతో పాటు ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల వారితో మంచి ప్రజా సంబంధాలు కలిగి ఉండటం ఏరియా ప్రగతికి కార్మిక సంక్షేమానికి ఆయన పనితీరు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని శుభాకాంక్షలను తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, దిశెట్టి రమేశ్, మస్తాన్, పి కె నాగరాజు, పద్దం శ్రీనివాస్, కటారి ప్రసాద్ సర్వే నరేష్, ఇమ్రాన్ ఖాన్, కళ్యాణ్ కుమార్, రాజేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపైనే మొక్కజొన్న పంట... రైతుల ఆవేదన విన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

- దౌలత్ నగర్‌లో మిల్లును పరిశీలించి రైతులతో మాట్లాడిన ఎర్రబెల్లి దయాకర్ రావు
- ప్రతి గింజ కొనేవరకు రైతుల పక్షాన పోరాటం

**పాలకుర్తి మే 14(డిడి 9 వార్త)**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గోదాముల కొరత బస్తాల సమస్య లారీలు అందుబాటులో లేకపోవడంతో సుమారు 100కు పైగా లోడు వాహనాలతో రైతులు రోజుల తరబడి రోడ్లపైనే నిరీక్షిస్తున్నారు0ఒక్కో బస్తాకు రూ.300 వరకు ఖర్చవుతున్నా పంట మాత్రం కొనుగోలు కేంద్రాల నుంచి కదలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “బస్తా మాదే... అమాలి ఖర్చు మాదే... అయినా మా పంట కొనేవారు లేరు” అంటూ రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఈ సందర్భంగా అక్కడి నుంచి వెళ్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని రైతులు అడ్డుకొని తమ సమస్యలను వివరించారు వెంటనే స్పందించిన ఆయన మార్క్‌ఫెడ్ GMతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మద్దతు ధర రూ.2400 ఉండగా రైతులు రూ.1600-1800కే పంట అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగైతే సగం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభం కాలేదని, ప్రారంభమైన చోట్ల కూడా బస్తాలు, లారీలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ప్రతి గింజ కొనేవరకు రైతుల పక్షాన పోరాడుతాం” అని ఎర్రబెల్లి స్పష్టం చేశారు

# అంతా నా ఇష్టం అడ్డుకునేది ఎవరూ ? అడ్డు చెప్పేది ఎవరు?

- నోటీసులకు 'బేఖాతర్'
- బాబుల్ రెడ్డి నగర్‌లో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం
- అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి యధేచ్ఛగా నిర్మాణం
- ప్రధాన రహదారిపై భారీ వ్యాపార సముదాయం
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న యజమాని



**రాజేంద్రనగర్, మే 13 డిడి 9 వార్త**

అధికారుల హెచ్చరికలు బూడిదలో పోసిన పన్నీరులా మారాయి.నిబంధనలకు విరుద్ధంగా,కనీస అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై అత్తాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసినా, సదరు యజమాని మాత్రం 'నా ఇష్టం' అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అత్తాపూర్ సర్కిల్ మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ ప్రధాన రహదారిపై వెలుస్తున్న భారీ అక్రమ షెడ్డు నిర్మాణం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది.

**నిబంధనలు గాలికి వదిలేసి**

ప్రధాన రహదారి పక్కనే ఒక భారీ వ్యాపార సముదాయానికి సంబంధించి షెడ్డు నిర్మాణం వేగంగా జరుగుతోంది.అయితే ,ఈ నిర్మాణానికి సంబంధించి ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేవని సమాచారం.ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ స్థలంలో నిబంధనలు తుంగలో తొక్కి ప్రణాళికా బద్ధంగా కాకుండా భారీ ఎత్తున రేకుల షెడ్డును నిర్మిస్తున్నారు.

**నోటీసులు ఇచ్చినా ఆగని పనులు**

ఈ అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు అందడంతో అత్తాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమని తేల్చడమే కాకుండా,తక్షణమే పనులను నిలిపివేయాలని ఆదేశిస్తూ యజమానికి లిఖితపూర్వక నోటీసులు జారీ చేశారు.కానీ, అధికారుల నోటీసులను సదరు వ్యక్తి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నోటీసు అందిన తర్వాత పనులు ఆపాల్సింది పోయి, మరింత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తుండటం గమనార్హం.

**ముడుపుల మాయాజాలమా?**

నోటీసులు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారా.? లేక సదరు యజమాని వెనుక రాజకీయ బలముందా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రధాన రహదారిపై ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణం జరుగుతున్నా, పనులు ఆగకపోవడం వెనుక లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు."రోడ్డు పక్కన భారీ షెడ్డు నిర్మిస్తున్నా అధికారులు నోటీసులకే పరిమితం కావడం విడ్డూరం. తక్షణమే కూల్చివేతలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలను కాపాడాలనీ స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి,బాబుల్ రెడ్డి నగర్ ప్రధాన రహదారిపై జరుగుతున్న ఈ అక్రమ షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవాలని, అనుమతులు లేని కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# బీసీ కళ్యాణ మండపం నందు నూతన బోర్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు.మే 14 (డి డి 9వార్త)**

మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామంలోని బీసీ కళ్యాణ మండపం నందు గురువారం నాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతన బోర్ పనులకు పూజా కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో RWS AE, DE, MPO వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, జిల్లా ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు బీసీ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ బోరు ప్రవేటు వ్యక్తి వినియోగం.. అనే వార్త కదనానికి స్పందన








ప్రభుత్వ బోరు ప్రవేటు వ్యక్తి వినియోగం

- నోటీసులు జారీ చేసిన పంచాయితీ కార్యదర్శి

బోనకల్,మే13,(డీడీ9 వార్త): సాధారణంగా ప్రభుత్వ స్థలంలో లేదా ప్రభుత్వ నిధులతో తవ్విన బోరును ప్రైవేట్ అవసరాలకు వాడుకోవడానికి అధికారుల అనుమతి తప్పనిసరి. అనధికారికంగా వాడుకోవడం చట్ట విరుద్ధం.సరిగ్గా ఇదే సంఘటన మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో చోటుచేసుకుంది. సీతానగరం గ్రామంలో ఎస్సీ కాలనీలో 6వ వార్డ్ లో ప్రజల మంచి నీటి సౌకర్యార్థం గతంలో ప్రభుత్వం బోరు ఏర్పాటు చేసి ప్రజలు దాహార్తిని తీర్చేందుకు వినియోగించారు.అనంతరం గత కొన్ని సంవత్సరాలుగా ఆ బోరు నిరుపయోగంగా మారడంతో ఆ చేతి పంపును స్థానికుడు కొమ్మగిరి స్వామి దానికి విద్యుత్ మోటార్ బిగించి తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటున్నట్లు స్థానికులు గత ఐదు రోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్,ఎంపీడీవోకి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. తాము ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించడంలేదని వాపోతున్నారు. కొమ్ముగిరి స్వామీ స్వయానా గ్రామ పంచాయతీ సర్పంచ్కొమ్మగిరి భిక్షం సోదరుడు కావడం విశేషం....

గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరణ:
ఇదే విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్ ని వివరణ కోరగా విద్యుత్ మోటార్ నీ అనధికారకంగా వినియోగించుకుంటున్న కొమ్మగిరి స్వామికి నోటీసీలు జారీ చేశామని త్వరలో దాన్నీ తొలగిస్తామన్నారు.వీరితో పాటు రోడ్లపై గేదెలు,ఎరువు దిబ్బలు వేసిన వాటిని తొలగించాలని 9మందికి నోటీసులు కూడ ఇచ్చినట్లు తెలిపారు.గ్రామ పంచాయతీకి సంబంధించిన వాటిని ఎటువంటి అనుమతులు లేకుండా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- **డీడీ9 వార్త ఎఫెక్ట్ .....**
- **అనధికారకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ ను తొలగించిన పంచాయతీ సర్పంచ్,కార్యదర్శి**

**బోనకల్,మే14,(డీడీ9 వార్త):** డీడీ9 వార్త తెలుగు దినపత్రిక లో ప్రచురితమైన 'ప్రభుత్వ బోరు ప్రవేటు వ్యక్తి వినియోగం' అనే కథనానికి సీతానగరం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ముగిరి బిక్షమయ్య,పంచాయతీ కార్యదర్శి వినోద్ స్పందించారు.గ్రామం లోని ఎస్సీ కాలనీలో 6వ వార్డ్ లో కొమ్ముగిరి స్వామి అనధికారకంగా ప్రభుత్వ బోరును తన సొంత అవసరాలకు వాడుకునేందుకు పైపులు తీసి విద్యుత్ మోటార్ అమర్చి వాడుకుంటున్నట్లు గురువారం డిడి9 వార్త దినపత్రిక లో ఒక కథనం ప్రచురితమైంది. దానికి స్పందించిన సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి దానిని వెంటనే తొలగించారు,స్థానిక సమస్యను అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యల పరిష్కరించిన తీరుపై స్థానిక 6 వార్డు ప్రజాలు హర్షం వ్యక్తం చేస్తూ డిడి9 వార్తకి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం డిడి9 వార్త ప్రజల పక్షాన నిలుస్తూ అండగా నిలవాలని ఆకాంక్షించారు.



# బడిబాట ప్రారంభం

**మహాదేవపూర్ మే 14 ( డిడి 9వార్త )**

తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ప్రొ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ బడిబాట ర్యాలీ తీశారు. ఈ ర్యాలీలో ప్రైవేట్ వద్దు సర్కార్ బడి ముద్దు అని నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు పాల్గొని ప్రభుత్వ బడి యొక్క గొప్పతనం గ్రామస్తులకు వివరించారు. అందరు తమ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు 21 వస్తువులతో స్కూల్ కిట్ అందించనున్నారు. మా బడిలో చేరిన విద్యార్థులను పట్టుదలతో చదివించి అత్యుత్తమ ఫలితాలు తెస్తామని ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి,రాజయ్య, సిరంగి రమేష్,లచ్చయ్య, అనిల్ కుమార్, షాజహా, వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు మల్లేశం, సీఆర్పీ మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.





# సుమారు 11 లక్షల రూపాయల విలువచేసే CMRF చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి..**

**మణుగూరు.మే 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం నాడు మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుమారు 11 లక్షల రూపాయల విలువచేసే ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. బూర్గంపాడు మండలానికి చెందిన 18 మంది మరియు పినపాక మండలానికి చెందిన 6 మంది లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేసి వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటోందని తెలిపారు.ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తాళ్లూరి పంచాక్షరయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- **ఇరవెండి గ్రామంలో ఆత్మీయ భేటీ – శాలువాతో సత్కారం, స్థానిక అంశాలపై చర్చ.**

**మణుగూరు.మే 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇరవెండి గ్రామంలో గురువారం ఆత్మీయ వాతావరణంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయ జీవితంలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దర్శనం అనంతరం నేరుగా ఇరవెండి గ్రామానికి చేరుకుని పంచాక్షరయ్య నివాసంలో భేటీ అయ్యారు.తన నివాసానికి విచ్చేసిన మంత్రిని పంచాక్షరయ్య సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించుకుని స్థానిక పరిస్థితులు, ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి అంశాలపై చర్చించుకున్నారు.

ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో ITDA ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..

- **గిరిజన సంక్షేమ శాఖ సమీక్షా సమావేశం లో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పాయం.**

**మణుగూరు.మే 14 (డి డి 9వార్త)**



భద్రాద్రి జిల్లా, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం నాడు మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గ పరిధిలో ITDA ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు త్వరితగతిన అందుబాటులోకి రావాలని సూచించారు.

ఇంకా నియోజకవర్గ పరిధిలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే పనుల విషయంలో సంబంధిత శాఖ మంత్రులతో మాట్లాడి తగిన అనుమతులను, నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధము చేయాలనీ అధికారులకు సూచించారు. పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోపు అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఉప ఇంజనీర్ రాజు, సహాయ ఇంజనీర్లు శ్రీకాంత్, ప్రసాద్, శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట లో ఘనంగా పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం

- **అశ్వారావుపేట అభివృద్ధికి జీవితాంతం కట్టుబడి ఉంటా : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**
- **రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం – ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**



**అశ్వారావుపేట:మే 14 (డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే శ్రీ జారే ఆదినారాయణ ప్రభుత్వ హార్టికల్చర్ కళాశాలను ప్రారంభించిన అనంతరం అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పదిహేను జిల్లాలకు చెందిన ఆయిల్ పామ్ రైతులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సమ్మేళనం ప్రారంభానికి ముందు మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు రైతులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ బృందాల నృత్యాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు, గిరిజన మహిళల హారతులతో సభా ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. అనంతరం రైతులు మంత్రికి పూలమాలలు వేసి సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని ప్రత్యేక డిజిటల్ ప్రదర్శన రూపంలో సభలో ప్రదర్శించారు. ఆయన ప్రజా జీవితం, రైతు సంక్షేమం కోసం చేసిన పోరాటాలు, సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల అభివృద్ధి, విద్యా సంస్థల ఏర్పాటు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలను వీడియో రూపంలో చూపించగా సభలో పాల్గొన్న రైతులు, ప్రజలు హర్షధ్వానాలతో అభినందించారు.

సభలో ప్రసంగించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భావోద్వేగానికి లోనయ్యారు. "గత 50 సంవత్సరాలుగా ప్రత్యక్షంగా, పరోక్షంగా నన్ను రాజకీయంగా నడిపించిన ప్రతి ఒక్కరికీ పాదాభివందనం చేస్తున్నాను. ప్రజల ఆశీస్సులు లేకపోతే నేను ఈ స్థాయికి చేరుకునేవాడిని కాదు. జీవితాంతం ప్రజలకు రుణపడి ఉంటాను" అని అన్నారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావని, కానీ ప్రజల ప్రేమ, ఆదరణ శాశ్వతమని పేర్కొన్నారు.

అభివృద్ధే తన రాజకీయ జీవిత ధ్యేయమని స్పష్టం చేసిన మంత్రి, ఒకప్పుడు సైకిల్ కూడా వెళ్లలేని రహదారులపై నేడు ఆధునిక వాహనాలు తిరుగుతున్నాయంటే అది ప్రాంత అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సాగునీరు, రహదారులు, విద్య, వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు చేరువ కావడం వల్లే అభివృద్ధి సాధ్యమైందన్నారు.

గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జీఓ నెంబర్-3 కీలకపాత్ర పోషించిందని, ఆ ఘనత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారిదేనని అన్నారు. గిరిజన యువత చదువులో, ఉపాధిలో ముందుకు రావాలని కోరారు.

అశ్వారావుపేట ప్రాంత వ్యవసాయ సామర్థ్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన మంత్రి, "భారతదేశంలో ఎక్కడ పండే పంట అయినా అశ్వారావుపేటలో పండుతుంది. ఇక్కడి నేల ఎంతో సారవంతమైనది. రైతులు కష్టపడే స్వభావం కలిగిన వారు" అని కొనియాడారు. రైతుల ఆదాయం పెంచడం కోసం శాస్త్రీయ వ్యవసాయం, ఉద్యానవన పంటల సాగు, మార్కెట్ ఆధారిత వ్యవసాయ విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు వెనుక ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరిస్తూ, యువతకు ఆధునిక వ్యవసాయ విద్య అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కళాశాలలో పరిశోధనలు, ప్రాక్టికల్ శిక్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతులకు ఉపయోగపడే కొత్త విధానాలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

ప్రపంచ మార్కెట్‌లో ఏ పంటకు అధిక డిమాండ్ ఉంటే రైతులు ఆ పంటను సాగు చేయాలని మంత్రి సూచించారు. మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగు చేస్తే రైతులు ఆర్థికంగా మరింత బలపడతారని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని, రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట ప్రాంతాన్ని వ్యవసాయ రంగంలో ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తామని, ఉద్యానవన కళాశాల ఏర్పాటు ఈ ప్రాంత భవిష్యత్తును మార్చే కీలక అడుగని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సభలో పాల్గొన్న ఆయిల్ ఫెడ్ అధికారులు ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు అధిక లాభాలు వస్తాయని వివరించారు. పామాయిల్ సాగులో ఆధునిక పద్ధతులు, దిగుబడి పెంపు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పలువురు రైతులు తమ అనుభవాలను సభలో పంచుకొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ ఫెడ్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, గిరిజన నాయకులు, వివిధ గ్రామాల రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# భద్రాద్రికి 'పుష్కర' శోభ.. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

- **వచ్చే ఏడాది జులైలో గోదావరి పుష్కరాలు**
- **భక్తులకు ఇబ్బంది లేకుండా భారీ ఏర్పాట్లు**
- **రూ. 350 కోట్లతో ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభం**
- **సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాచలం, మే 14 డిడి9 వార్త**

వచ్చే ఏడాది జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాలకు భద్రాచలం దివ్యక్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం భద్రాచలం చేరుకున్న ఆయన, శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం అధికారులతో కలిసి పుష్కర ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

యుద్ధ ప్రాతిపదికన పుష్కర ఏర్పాట్లు

పుష్కరాల సమయంలో దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. "ప్రతి శాఖ అధికారి భద్రాచలం అభివృద్ధిని బాధ్యతగా తీసుకోవాలి. పట్టణంలోని వీధులు, వార్డులు పరిశుభ్రంగా ఉండటంతో పాటు శానిటేషన్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆదేశించారు. కరకట్ట వెంబడి నర్సరీ ప్లాంట్లు, రహదారులు, విద్యుత్ దీపాల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, రోడ్లపై చెత్త వేసే వారికి జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు.

వరద ముంపుపై అప్రమత్తత

గోదావరి వరద ముంపును దృష్టిలో ఉంచుకుని ఇరిగేషన్ అధికారులు షట్టర్ల మరమ్మతులు చేపట్టాలని, జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపాలని కోరారు.

రూ. 350 కోట్లతో ఆలయ అభివృద్ధి

అంతకుముందు స్వామి వారిని దర్శించుకున్న మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో భద్రాద్రి ఆలయ పునరుద్ధరణ పనులు ఈ నెలలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. సుమారు రూ. 350 కోట్లతో ఆగమ శాస్త్రం ప్రకారం, వేద పండితుల సూచనల మేరకు ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 1986లో ఎన్టీఆర్ హయాంలో తాను మంత్రిగా ఉన్నప్పుడే ఈ క్షేత్రం అభివృద్ధికి పునాదులు పడ్డాయని, ఇప్పుడు మళ్లీ ఈ బాధ్యత రావడం సంతోషంగా ఉందని తుమ్మల అన్నారు.

పర్ణశాలకూ ప్రాధాన్యత

పుష్కరాల నాటికి అటు భద్రాచలంతో పాటు ఇటు పర్ణశాలలోని ఆలయంలోనూ భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. 'ప్రసాద్' పథకం కింద జరుగుతున్న పనులు పుష్కర ఏర్పాట్లకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు.

ఈ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య, ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఆలయ ఈవో దామోదర్ రావు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



